## లంచగొండుల వివరాలు ఏసిబికి తెలపండి

ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు, లంచగొండితనానికి పాల్పడుతున్నట్లు ఎలాంటి సమాచారమున్నా అవినీతి నిరోధక శాఖకు తెలయజేయ వలసిందిగా ఏసిబి డైరెక్టర్ జనరల్ ప్రజలను కోరారు. సమాచారం అలందించిన వారుపేరు, వివరాలను గోప్యంగా ఉంచుతామని ఒక ప్రకటనలో తెలిపారు.

వివరాలకు:

డైరెక్టర్ జనరల్, అవినీతి నిరోధక శాఖ,
మొజంజాహి మార్కెట్ రోడ్, హైద్రాబాద్ -500 001
ఫోన్: (040) 2475132, 247456, 24745626


# దేశ టైమ్స్

DESHA TIMES
TELUGU DAILY
VOLUME: 16 ISSUE:152

తెలుగు దినపత్రిక


## పార్లమెంట్ కు అజిత్ దోవల్...

న్యూఢిల్లీ,పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతున్న సమయంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పార్లమెంట్‌కు చేరుకోవడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. బుధవారం నాడు లోక్‌సభలో యాంటీ పేపర్ లీక్ బిల్లుపై కీలక చర్చ జరుగుతోంది. మొదట ప్రతిపక్షాల ఆందోళనతో సభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. అనంతరం సభ ప్రారంభం కాగా, యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చ నడుస్తోంది. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ పేపర్ లీక్ బిల్లుపై మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీక్ విషయంలో ఏం జరిగిందో బీజేపీ ఎంపీలు తమ పిల్లలను అడగాలన్నారు. యువత సెంటిమెంట్ ను కేంద్రం గౌరవించాలని, వారి జీవితాలను ప్రమాదంలోకి నెట్టవద్దని తన ప్రసంగంలో కేంద్రాన్ని కోరారు.అజిత్ దోవల్ పార్లమెంట్‌కు చేరుకోగానే సోషల్ మీడియాలో ఊహాగానాలు మొదలయ్యాయి. ఆయన మంత్రులకు ఏదైనా కీలకమైన భద్రతా అంశంపై సమాచారం ఇవ్వడానికి వచ్చారా లేక ఏదైనా సున్నితమైన అంశంపై


నల్లగొండ సంపుటి: 16 సంచిక :178 ఎడిటర్ : సయ్యద్ పాష తేది: శుక్రవారం 31-07-2026 పేజీలు:4 వెల: 1.00


## ఈ20 పెట్రోల్ వాడాలంటే పాత వాహనాల్లో పార్టులు మార్చాల్సిందే..



న్యూఢిల్లీ,ఈ20 పెట్రోల్ విషయంలో అనేక వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ20 పెట్రోల్ వల్ల వాహనాలు పాడవుతున్నాయని కొందరు యజమానులు అంటుంటే.. అలాంటిదేం లేదని కేంద్రం చెబుతోంది. అందులోనూ పాత వాహనాలు బాగా దెబ్బతింటున్నాయనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంపై పార్లమెంట్‌లో కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. కొన్ని రకాల పాత (బీఎస్-3) వాహనాలు ఈ20 పెట్రోల్‌తో నడవాలంటే కొన్ని పార్టులు మార్చుకోవాల్సిందే అని స్పష్టం చేశారు.ఇథనాల్ కలిసిన పెట్రోల్‌తో పనిచేయాలంటే వాహనాల ఇంజిన్‌కు మోడిఫికేషన్ అవసరం లేదని, అలాగే, వాటి సామర్థ్యంలో కూడా మార్పు ఉండబోదని గడ్కరీ తెలిపారు. ఒక ప్రశ్నకు సమాధానంగా పార్లమెంట్‌లో బుధవారం గడ్కరీ ఈ వివరాల్ని వెల్లడించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్), ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం (ఐఐపీ), డెహ్రాడూన్‌తోపాటు ఎస్ఐఏఎం, ఏఆర్ఏఐ సంస్థలతో కలిపి సంయుక్తంగా నిర్వహించిన సర్వే ఆధారంగా ఈ వివరాలు వెల్లడిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే, కొన్ని పాత బీఎస్-3 వాహనాలకు సంబంధించి కొన్ని రబ్బర్ పార్టులు, కంపోనెంట్స్ మార్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు. బీఎస్-3 వాహనాలు ఏప్రిల్ 1, 2005న అందుబాటులోకి వచ్చాయన్నారు. అప్పటినుంచి 2016లోపు తయారైన వాహనాల్లోనే విడిభాగాలు మార్చుకోవాల్సి ఉంటుందని వివరించారు. కొన్ని రబ్బర్ పార్ట్స్, గ్యాస్కెట్లు మారిస్తే సరిపోతుందన్నారు.వాహనాల రెగ్యులర్ సర్వీస్ ద్వారా ఈ పార్ట్స్ మార్చుకోవచ్చని, ఇందుకోసం పెద్దగా మోడిఫికేషన్స్ అవసరం లేదని గడ్కరీ చెప్పారు. ఈ కేటగిరికి చెందిన టూవీలర్లు, కార్లలో ఈ20 పెట్రోల్ వినియోగానికి సంబంధించి ఇంజిన్‌లలో మార్పులు చేయక్కర్లేదని స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో ఈ20 పెట్రోల్ వల్ల వాహనాలు పాడవుతున్నాయని, ఉన్నట్లుండి బ్రేక్‌డౌన్ అవుతున్నాయని, మైలేజ్ తగ్గుతోందని వాహనదారులు ఫిర్యాదు చేస్తున్నారు. దీనిపై గడ్కరీ స్పందిస్తూ మైలేజీ తగ్గడానికి ఈ20 పెట్రోల్ ఒక్కటే కారణం కాదని, అనేక అంశాల ఆధారంగా మైలేజీ తగ్గడం, పెరగడం జరుగుతుందని వివరించారు. ఈ20 పెట్రోల్ వినియోగంపై ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు.

### మంటల్లో కారు దగ్ధం..ప్రయాణికులు క్షేమం

సంగారెడ్డి,ఆర్సీపురం జాతీయ రహదారి వద్ద జాతీయ రహదారి పై కారు దగ్ధం అయింది. రన్నింగ్ కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కారులోని ప్రయాణికులు గమనించి బయటికి దిగడంతో ప్రాణాపాయం తప్పింది. ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.

## ఉదయ్ కృష్ణారెడ్డి రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు..



హైదరాబాద్, ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కేసు రోజురోజుకో కొత్త మలుపు తిరుగుతుంది. పరారీలో ఉన్న అతడిని పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. అయితే, కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. రిమాండ్ రిపోర్టు ప్రకారం... ఉదయ్ కృష్ణారెడ్డి.. బాధిత ట్రైనీ ఐపీఎస్ అధికారికి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం ఏర్పడింది.

### ట్రైనీ మహిళా ఐపీఎస్ పై లైంగిక వేధింపులు

ఉదయ్ వ్యక్తిగత వివరాలు తెలుసుకున్న అనంతరం ఆమె పరిచయం పెంచుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఆ తర్వాత జాతీయ పోలీసు అకాడమీలో (ఎన్‌పీఏ) శిక్షణ పొందుతున్న సమయంలో ఇద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగి కొంతకాలం వారి మధ్య సంబంధాలు కొనసాగినట్లు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నట్లు సమాచారం. ట్రైనీ మహిళా ఐపీఎస్ అధికారిపై లైంగిక వేధింపుల కేసులో నిందితుడిగా ఉన్న ఉదయ్ కృష్ణారెడ్డికి సంబంధించిన కీలక వివరాలు దర్యాప్తులో వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో పోలీసులు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో పలు అంశాలను ప్రస్తావించినట్లు సమాచారం.అయితే, ఈ ఏడాది మే నెలలో మహిళా ఐపీఎస్ అధికారికి వివాహం జరిగిన తర్వాత కూడా ఉదయ్ కృష్ణారెడ్డి ఆమెను వేధించడం కొనసాగించాడని బాధితురాలు తన ఫిర్యాదులో ఆరోపించినట్లు పోలీసులు తెలిపారు. ఆమె ఇతరులతో మాట్లాడటం లేదా సన్నిహితంగా ఉండటాన్ని ఉదయ్ వ్యతిరేకిస్తూ మానసికంగా వేధించేవాడని ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం.అంతేకాకుండా, ఎన్‌పీఏలో శిక్షణ సమయంలో మరికొందరు మహిళా ఐపీఎస్ అధికారులను కూడా ఉదయ్ ఇబ్బందులకు గురిచేసినట్లు ఆరోపణలు ఉన్నాయని రిమాండ్ రిపోర్టులో ప్రస్తావించినట్లు తెలుస్తోంది.

### ఉదయ్ స్వస్థలంలో విచారణ

అయితే, ఈ ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోందని.. పూర్తి వాస్తవాలు విచారణ అనంతరం మాత్రమే వెల్లడయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా, ఈ కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. హైదరాబాద్‌తో పాటు ఉదయ్ కృష్ణారెడ్డి స్వస్థలంలో కూడా విచారణ కొనసాగిస్తున్నారు. సోషల్ మీడియా ఖాతాలు, డిజిటల్ ఆధారాలు, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ వివరాలను పరిశీలిస్తూ సాక్ష్యాలను సేకరిస్తున్నారు. ప్రస్తుతం ఉదయ్ కృష్ణారెడ్డి న్యాయస్థానం ఆదేశాల మేరకు చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. దర్యాప్తు పురోగతిని బట్టి కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.

## భారీ వర్షాలు.. 'వర్క్ ఫ్రమ్ హోమ్'పై సైబరాబాద్ పోలీసుల కీలక సూచనలు!

హైదరాబాద్, గగనంలో కాళమేఘాలు ఆవరించి, వానదేవుడు విరుచుకుపడితే భాగ్యనగరంలో రహదారులు జలమయమవుతాయి! ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ఒక్కసారిగా వర్షం పడితే చాలు... కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి, ప్రయాణికులకు చుక్కలు కనిపిస్తాయి. అయితే, ఈసారి భారీ వర్షాల ముప్పు ఎదురవుతున్న తరుణంలో ట్రాఫిక్ పద్మవ్యూహానికి చిక్కకుండా సైబరాబాద్ పోలీస్ యంత్రాంగం ఎలాంటి ముందస్తు ప్రణాళికతో రంగంలోకి దిగింది? కార్పొరేట్ దిగ్గజాలకు, ఐటీ సంస్థలకు ఎలాంటి ఆదేశాలు జారీ చేసింది?హైదరాబాద్‌లోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న ఐటీ, ఐటీఈఎస్, విభిన్న ప్రైవేట్ సంస్థలకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు విభాగం అత్యవసర మార్గదర్శకాలను జారీ చేసింది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, వీలైనంత వరకు కంపెనీలు తమ ఉద్యోగులకు 'వర్క్ ఫ్రమ్ హోమ్' సదుపాయాన్ని కల్పించాలని కోరింది. ప్రత్యక్షంగా ఆఫీసుల నుంచి విధులు నిర్వహించాల్సిన అవసరం లేని సిబ్బందిని ఇళ్ల నుంచే పనిచేసేలా చర్యలు తీసుకోవడం వల్ల రహదారులపై వాహనాల రద్దీ గణనీయంగా తగ్గుతుందని పోలీసు అధికారులు పేర్కొన్నారు.విడతల వారీగా లాగౌట్‌లు... మధ్యాహ్నం 2 గంటల నుంచే శ్రీకారం : ఒకేసారి వేలాది మంది ఉద్యోగులు ఆఫీసుల నుంచి బయటకు వస్తే రహదారులపై ఊపిరాడని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ సమస్యను నివారించేందుకు ఐటీ కంపెనీలు మధ్యాహ్నం 2:00 గంటల నుంచే విడతల వారీగా ముందస్తు లాగౌట్‌లు ప్రారంభించాలని పోలీసులు సూచించారు. తమ సంస్థల లాగౌట్ సమయాల ప్రణాళికను ముందుగానే సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు ఈమెయిల్ రూపంలో పంపాలని స్పష్టం చేశారు. ఈ సమాచారం ఆధారంగా



పోలీసు యంత్రాంగం ఏ ప్రాంతంలో ఎంతమంది సిబ్బందిని మోహరించాలో ముందస్తుగా అంచనా వేసి, సిబ్బందిని అలర్ట్ చేస్తుంది.అత్యవసర సేవలకు ప్రాధాన్యం... పౌరులకు అప్రమత్తత హెచ్చరికలు : రహదారులపై ట్రాఫిక్ జాం కావడం వల్ల అంబులెన్సులు, ఫైర్ ఇంజన్లు, మునిసిపల్ అత్యవసర వాహనాలకు ఎలాంటి ఆటంకం కలగకూడదనేది ఈ ముందస్తు వ్యూహం ప్రధాన ఉద్దేశం. అత్యవసర పనులు ఉంటే తప్ప సాధారణ ప్రజలు, వాహనదారులు రోడ్లపైకి రావొద్దని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. జీహెచ్ఎంసీ, మెట్రో వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖలతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టారు.

## రిజర్వాయర్లను నింపుకోవాలనే సోయి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు

హైదరాబాద్,గోదావరి, కృష్ణా నదుల ఎగువన కురుస్తున్న వర్షాలతో భారీగా వరద వచ్చి చేరుతోంది. కానీ ప్రాజెక్టులలోని అన్ని పంపులను ఆన్ చేసి, రిజర్వాయర్లను నింపుకోవాలనే సోయి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జూరాల నుంచి కిందున్న అన్ని రిజర్వాయర్లు, అన్ని పంప్‌సెట్లు ఆన్ చేసుకోవాలి.. అన్ని రిజర్వాయర్లు నింపుకోవాలి.. తాగునీటి అవసరాలకు మాత్రమే మేం నీళ్లిస్తాం.. వ్యవసాయానికి నీళ్లివ్వం అనే ధోరణిలో అధికారులు మాట్లాడుతున్నారు. దాదాపు నిన్న 45-50 వేల క్యూసెక్కుల పవర్ జనరేషన్ పేరు మీద నీళ్లు వదులుతున్నరు.. కానీ ఉన్న రిజర్వాయర్లను నింపాలి.. పంపులు ఆన్ చేయాలనేది మాత్రం విస్మరించారని అన్నారు.గోదావరి, కృష్ణా నదుల ఎగువన కురుస్తున్న వర్షాలతో భారీగా వరద వచ్చి చేరుతోంది. కొన్ని పంపులు ఆన్ చేశారు.. మరికొన్ని చేయలేదన్నారు. నీళ్లు వచ్చినప్పుడు ఒడిసి పట్టుకోవాలి కానీ వదలన్నీ బంద్ అయినప్పుడు ఏం చేస్తరని ప్రశ్నించారు. వరదలు వచ్చి జూరాల నిండుతున్నా పంపులు ఆన్ చేయలేదన్నారు. రైతులంతా ధర్నా చేస్తం.. మేమే ఆన్ చేసుకుంట



మని ధర్నా చేస్తే నిన్న ఆన్ చేశారు. ఇన్‌ఫ్లో ఎంత ఉందో అవుట్ ఫ్లో కూడా అంతే పవర్ జనరేషన్ పేరు మీద మొత్తం కింది వెళ్లిపోతున్నయన్నారు.ఎల్ నినో దృష్ట్యా గోదావరి, కృష్ణా నదుల నుండి కిందకి వృథాగా పోతున్న ప్రతి చుక్కను ఒడిసి పట్టుకోవాల్సిన అవసరం ఉంది. సరైన సమయంలో స్పందించకపోతే పాలమూరు ఎడారి కాక తప్పదని అధికారులు,ప్రభుత్వానికి హెచ్చరించారు.

## 2034 వరకూ నేనే ముఖ్యమంత్రిగా ఉంటా : సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జులై 30 : విద్యావ్యవస్థ రాష్ట్రంలో బలపడిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలోనూ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యావ్యవస్థ ఉండాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని స్పష్టం చేశారు. గురువారం) ఎంసీహెచ్ఆర్డీ(వీజ=ఎ=ణ)లో ఫిన్‌లాండ్, జర్మనీ దేశాలలో పర్యటించి వచ్చిన ఉపాధ్యాయుల బృందంతో ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 'టీచర్ ఇంటర్నేషనల్ ఎక్స్‌పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్‌చేంజ్' కార్యక్రమంలో భాగంగా ఫిన్‌లాండ్, జర్మనీ దేశాల్లో ఉపాధ్యాయుల బృందం పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.

### రెసిడెన్షియల్ స్కూళ్లకు పీవీ శ్రీకారం చుట్టారు..

జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, పీవీ నర్సింహారావు వేసిన పునాదులతో ఇప్పుడు మన దేశంలో లైఫ్‌స్పాన్ పెరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రెసిడెన్షియల్ స్కూళ్లకు పీవీ శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇక్కడి పిల్లలు ప్రపంచంతో పోటీ పడాలని చెప్పారు. విద్యలో నాణ్యత పెరగాలని, పిల్లలకు పౌష్టికాహారం అందాలని సూచించారు. తెలంగాణలో తనకు తెలిసిన మేధావులు ఇద్దరేనని.. వారిలో కేకే, జైపాల్‌రెడ్డి అని అభివర్ణించారు. విద్య విషయంలో బాధ్యత తీసుకోవాలని కేకేను అడిగానని చెప్పుకొచ్చారు. ఆయన సలహాదారుగా అనేక సూచనలు చేస్తున్నారని తెలిపారు. వెనకబాటుతనానికి కారణం చదువులేకపోవడమేనని చెప్పుకొచ్చారు. చదువుకున్న ఎస్సీలు సమాజంలో మంచి స్థానంలో ఉన్నారని వివరించారు. ఆస్తులున్నా.. చదువు లేకపోతే సమాజంలో వెనకపడిపోతున్నారని వెల్లడించారు. విద్యార్థులను సమాజంలో గొప్పగా నిలబెట్టగలిగిన శక్తి ఉపాధ్యాయులకు ఉందని కొనియాడారు. ప్రతీ విద్యార్థిపై రూ.1,08,000 ఖర్చు తాము చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

### ప్రపంచంతో పోటీ పడాలంటే ఈ విద్యా నాణ్యత సరిపోదు..



పీవీ నర్సింహారావు రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సర్వేల్‌లో ఆ స్కూల్లోనే ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు చదువుకున్నారని ప్రస్తావించారు. నవోదయకు స్ఫూర్తి సర్వేల్ గురుకులమని చెప్పుకొచ్చారు. ప్రపంచంతో పోటీ పడాలంటే ఈ విద్యా నాణ్యత సరిపోదని అభిప్రాయపడ్డారు. ప్రపంచం ఇంకా మెరుగైన నాణ్యమైన విద్య ఆశిస్తుందని తెలిపారు. నేర్చుకోవడమే కాదని.. నేర్చుకున్న వాళ్లతో ఇక్కడి విద్యార్థులు పోటీ పడాలని అన్నారు. జర్మన్, జపాన్, సౌత్ కొరియా, చైనా లాంటి దేశలతో ఇక్కడి విద్యార్థులు పోటీ పడాలని సూచించారు. బదిలీలు, ప్రమోషన్లు అన్నీ అడగకుండానే తాము ఇచ్చామని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల సమస్యలు తనకు వదిలేయాలని అన్నారు. వారి సమస్యలను తాను పరిష్కరిస్తానని మాటిచ్చారు. 2023 వరకు ఒకటో తేదీనే జీతాలు పడ్డాయా? అని ప్రశ్నించారు. ఈ మూడేళ్లు తెలంగాణను సక్రమంగానే నడిపించానని స్పష్టం చేశారు. ఎక్కడా ఆగం కాలేదని.. కలగాపులగం చేయలేదని తెలిపారు. ప్రతి విద్యార్థిపై రూ.1,08,000 ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. 2014-23 మధ్య డ్రాపౌట్స్ పెరిగాయని వివరించారు. 2023-26 వరకు డ్రాపౌట్స్ తగ్గి అడ్మిషన్లు పెరిగాయని చెప్పుకొచ్చారు. విద్యాశాఖలో తాము తెచ్చిన సంస్కరణలే ఇందుకు కారణమని వెల్లడించారు. క్రమశిక్షణ లేకపోతే ఎంత తెలివి ఉన్నా పనికిరారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.


## రెండు రోజులుగా వర్షాలు.. అధికారులు అందరూ ఫీల్డ్‌లో ఉండాల్సిందే



హైదరాబాద్, జులై 30: తెలంగాణలో రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలు, ఆర్ అండ్ బీ డివిజన్ల వారీగా రోడ్లు, బ్రిడ్జిలు, లో కాజ్‌వేలు, కల్వర్టుల వివరాలపై ఆరా తీశారు. ముంపు ప్రాంతాల్లో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కల్వర్టులు, లో కాజ్‌వేలు, కోతకు గురైన రోడ్ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు అందరూ ఫీల్డ్‌లో ఉండాలని ఆదేశించారు.ఇప్పటికే నిర్మాణంలో ఉన్న రోడ్లు, బ్రిడ్జిల వద్ద తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఇరిగేషన్ శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి రోజు ఫీల్డ్ రిపోర్ట్ తయారు చేయాలని, క్షేత్రస్థాయి ఇంజినీర్లతో మొబైల్ ఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని వెల్లడించారు. ఈఎన్సీ నుంచి ఏఈ వరకూ అందరు పూర్తి అలెర్ట్‌గా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## ఏసీ గదుల నుంచి మిమ్మల్ని బయటకు ఈడ్చుకొస్తాం

న్యూఢిల్లీ: పార్లమెంట్ సమావేశాల్లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. విద్యార్థులు పెల్లెట్ దాడుల్లో గాయపడిన ఘటనపై ప్రతిపక్షం సిగ్గుపడుతోందని, కొందరు చూపు కోల్పోయారని ఆరోపిస్తూ, ప్రభుత్వం కూడా అదే భావనతో ఉందా అని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై విమర్శలు చేస్తూ.. ఏదో ఒక రోజు ప్రతిపక్షం "మిమ్మల్ని ఏసీ గదుల నుంచి బయటకు ఈడ్చుకొచ్చి" ప్రజల ముందుకు తీసుకొస్తుందని ఖర్గే అన్నారు. దీంతో రాజ్యసభలో దుమారం చెలరేగింది. దీనిపై స్పందించిన కేంద్రమంత్రి జేపీ నడ్డా... ఖర్గే పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధమైన పదాలు వాడారని ఆరోపించారు. ప్రసంగించే సమయంలో భావోద్వేగాలకు లోనుకావద్దని ఆయన సూచించారు.ఆ తర్వాత మల్లికార్జున ఖర్గే మళ్లీ స్పందిస్తూ.. "మిమ్మల్ని ఏసీ గదుల నుంచి బయటకు ఈడ్చుకొస్తాం" అన్న తన వ్యాఖ్య విద్యార్థులు, మహిళలు, ప్రజల శక్తిని ఉద్దేశించిందేనని మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నవారిని చివరకు వారి గదుల నుంచి బయటకు వచ్చేలా చేసేది ప్రజాశక్తేనని ఆయన అన్నారు.విద్యార్థుల నిరసనలు, పోలీసుల చర్యల అంశంపై మల్లికార్జున ఖర్గే ప్రభుత్వంపై విమర్శలు చేశారు. బిహార్‌లో ఏకే-47లు ఎందుకు వినియోగించారని ఆయన ప్రశ్నించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రిగా రాజీనామా చేసిన ధర్మేంద్ర ప్రధాన్‌కు పార్లమెంట్ ప్రాంగణంలో "యుద్ధ వీరుడి" తరహాలో ఎలా స్వాగతం పలికుతారని కూడా ఆయన ప్రశ్నించారు.విద్యార్థుల నిరసనలను చల్లార్చేందుకే ప్రశ్నపత్ర లీకుల



నిరోధక బిల్లును ప్రభుత్వం హడావుడిగా తీసుకొచ్చిందని ఖర్గే ఆరోపించారు. సవరణ బిల్లును ప్రతిపక్షం స్వాగతిస్తోందని మల్లికార్జున ఖర్గే అన్నారు. అయితే ప్రశ్నపత్ర లీకులను ఎలా అడ్డుకుంటారో ఇందులో స్పష్టంగా చెప్పలేదని, అందువల్ల ఇది అసంపూర్ణంగానే ఉందని పేర్కొన్నారు. లీకులను ఎదుర్కొనే వ్యూహాన్ని వివరించకుండా, శిక్షలకు సంబంధించిన సంఖ్యలను మాత్రమే ప్రభుత్వం మార్చిందని ఆయన ఆరోపించారు. ప్రశ్నపత్ర లీకుల నిరోధక బిల్లు రాజ్యసభలో చర్చకు వచ్చిన సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. "మీ నోరు కుట్టేశారా?" అంటూ ఆయన ప్రశ్నించారు.

